Sahitya Akademi Award-2024, Eanadu, Dt.19.12.2024

# సాహితీ నారాయణీయం!

ంగళూరు (సాంస్కృతికం), స్టుడే : కేంద్రసాహిత్య అకా పురస్కార కిరీటం కన్నడ రచ ఆచార్య కేవీ నారాయణను చింది. దేశంలోని 21 భార భాషలకు చెందిన పుస్తకాలకు పురస్కారాలను సంస్థ న కార్యాదర్శి డాక్టర్ శ్రీనివాసరావు ప్రకటించారు. ర్య నారాయణ రచించిన 'నుడిగళ అళివు' అనే విమ గ్రంథానికి ఈ అవార్డు రావటం విశేషం. పుస్తక క సమితిలో సాహితీవేత్తలు ఒ.ఎల్.నాగభూషణ ు, ఆచార్య హళేమనె రాజశేఖర్, ఆచార్య సర్ జూకా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించగా.. అకాడమీ అధ్య ఆచార్య మాధవ్‌కౌశిక్ పర్యవేక్షించారు. పురస్కారం లక్ష రూపాయల నగదు, తామ్రఫలకం అందిస్తారు. 8న దిల్లీలో ఆయనను సత్కరించనున్నారు. న్నడ భాషా శాస్త్రజ్ఞుడు, సాహితీకారుడు, విమర్శకుడు ఆచార్య కంపలాపుర, వీరణ్ణ నారాయణ.. మైసూరు జిల్లా కంపలాపురలో 1948లో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం పుట్టిన ఊరులోనే పూర్తి చేసి మాధ్యమిక విద్య కోసం బెంగుళూరులోని నేషనల్ కళాశాలలో చేరారు. మైసూరు యువరాజా కళాశాలలో పట్టభద్రుడిగా ఎదిగి.. అక్కడే బీఎడ్ పూర్తి చేశారు. ఉపాధ్యాయవృత్తితో జీవితాన్ని సుసంపన్నం చేసుకున్నారు. కన్నడ సాహిత్యంలో స్నాతకోత్తర పట్టా, పరిశోధక పట్టాలు అందుకుని హంపీ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రారుగా సేవలందించారు. కన్నడలో అనేకానేక రచనలతో



ఆచార్య కె.వి.నారాయణ

పాఠకుల మదిదోచారు. కన్నడ జగత్తు, నమ్మోడనే నమ్మనుడి, భాషెయ సుత్త ముత్త, ద్విభాషికతె, బేరు కాండ చిగురు.. తదితర రచనలు అందించారు. కన్నడ రాజ్యోత్సవ, కర్ణాటక సాహిత్య పురస్కారాలు అందుకున్న ఆయన కీర్తికిరీటంలో కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు ఒదిగిపోనుంది. శేషజీవితాన్ని ఆయన బెంగళూరులోని యలహంకలో గడుపుతున్నారు. 'ఈ పురస్కారం నన్నెంతో ఆనందపరచింది' అని ఆయన 'న్యూస్‌టుడే'తో తన ఆనందాన్ని పంచుకున్నారు.